# వాస్తవం డెయిలీ.ఇన్

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

సోమవారం

26.05. 2025




## పహల్గం దాడి పట్ల మరో బీజేపీ నాయకుడి సంచలన వ్యాఖ్యలు



పహల్గం దాడిలో మహిళలకు ధైర్యం లేకనే భర్తలను కోల్పోయారని, శిక్షణ లేకనే పర్యాటకులు చేతులు ముడుచుకొని చనిపోయారని వ్యాఖ్యానించిన బీజేపీ ఎంపీ రామ్ చందర్ జంగ్రా

3



# కవితపై సస్పెన్షన్ వేటు.. ?



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సంతోష్ రావు
- కేసీఆర్ తో కవిత భేటీ కాకుండా సంతోష్ రావు ప్లాన్

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై త్వరలోనే సస్పెన్షన్ వేటు పడుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి.

2 లో

- కుటుంబం విచ్ఛిన్నం అవుతున్నా ఏమి మాట్లాడలేని నిస్సహాయుడిగా కేసీఆర్ సామ సంచలన వ్యాఖ్యలు



# ప్రాధాన్యమిస్తే సరే కాదంటే కొత్త పార్టీ

- తండ్రి కేసీఆర్‌తో తేల్చుకోవాలనుకుంటున్న ఎమ్మెల్సీ కవిత
- ఆయన పిలుపు కోసం ఎదురుచూపు..
- లేఖ లీకేజీపై ఆగ్రహంగా కేసీఆర్ తనయ లీకువీరులెవరో తేలే వరకు పార్టీకి దూరం

2 లో

- పార్టీ పెడితే తెలంగాణ జాగృతే? రోజంతా ఇంటికే పరిమితం..
- భర్త తరపు కుటుంబం, సన్నిహితులతో మంతనాలు

# కరోనా కేసులు పెరుగుతున్నాయ్..

- జర జాగ్రత్త..!
- రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్



3

## ఆర్మీకి ప్రీతి జింటా రూ.1.10 కోట్ల విరాళం

కో ఓనర్, నటి ప్రీతి జింటా మంచి మనసు చాటుకున్నారు. సౌత్ వెస్టర్న్ కమాండ్లోని సైనిక వితంతువుల సంక్షేమ నిధికి రూ.1.10 కోట్ల విరాళం ప్రకటించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఈ డొనేషన్ అందించారు. వీర నారీమణుల సాధికారితకు, వారి పిల్లల చదువు కోసం ఈ మొత్తాన్ని వెచ్చించనున్నారు. సైనికులు చేసిన త్యాగాలకు వెలకట్టలేమని, కానీ వారి కుటుంబాలకు అండగా ఉందామని ఆమె పిలుపునిచ్చారు.



# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై త్వరలోనే సస్పెన్షన్




బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై త్వరలోనే సస్పెన్షన్ వేటు పడుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి. ఏ క్షణమైనా కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారన్న ఆయన..కేటీఆర్ ను కాకుండా జోగినపల్లి సంతోష్ ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చేయనున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ చుట్టూ ఉన్న దయ్యాలు ఉన్నాయని కవిత చేసిన వ్యాఖ్యలను సామ ఉటంకిస్తూ ఆ దయ్యాలు ఎవరో కాదు%ొ%సంతోష్ రావు, కేటీఆర్ , హరీష్ రావు అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవితపై వేటు వేస్తే ఆమె సొంతంగా పార్టీ ఏర్పాటు చేస్తుందని, ఇందులో ఎలాంటి అనుమానం అక్కర్లేదని చెప్పారు. కేసీఆర్ తో కవిత భేటీ కాకుండా సంతోష్ రావు అడ్డుపడుతున్నాడని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఏం చేయాలో, ఎవర్ని కలవాలో సంతోష్ రావ్ నిర్ణయిస్తున్నారని చెప్పారు. కేసీఆర్ ను కలిసేందుకు వచ్చే ఎమ్మెల్యేల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇక, కవితతో మాట్లాడి సమస్యను పరిష్కరించే ఆలోచన కేటీఆర్ చేయడం లేదని, ఆయన ఆ దిశగా ఆలోచించడం లేదన్నారు. కేసీఆర్ ను సొంత మనుషులే వెన్నుపోటు పొడుస్తారన్న సామ%ొ% ఆయన పరిస్థితి జయలలితగా మారిందన్నారు. కుటుంబం విచ్చిన్నం అవుతున్నా ఏమి మాట్లాడలేని నిస్సహాయుడిగా మారాడని చెప్పారు. గతంలోపార్టీ అంతర్గత విషయాలను బయటకు వచ్చి మాట్లాడితే చర్యలు తీసుకున్న కేసీఆర్.. ఇప్పుడు ఏం చేయలేని స్థితిలో ఉన్నారన్నారు.

# ప్రాధాన్యమిస్తే సరే.. కాదంటే కొత్త పార్టీ




హైదరాబాద్ : భారత రాష్ట్ర సమితిలో తగిన ప్రాధాన్యం దక్కకుంటే తన దారి తాను చూసుకోవాలనే యోచనలో కేసీఆర్ తనయ కవిత ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై అధిష్ఠానం స్పందన కోసం ఆమె ఎదురుచూస్తున్నారు. కేసీఆర్ నుంచి పిలుపు వస్తే అన్ని విషయాలు కూలంకుషంగా చర్చించాలనుకుంటున్నారు. ప్రధానంగా రెండు అంశాలపై ఆమె పట్టుబడుతున్నట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. పార్టీలో తిరిగి తనకు సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె కోరుతున్నారు. అలాగే, కేసీఆర్ చుట్టూ ఉన్న కోటరీ, తాను ప్రస్తావించిన దయ్యాల సంగతి కూడా తేల్చాల్సిందేనని గట్టిగా పట్టుబడుతున్నారు. పార్టీ అధినేత సానుకూలంగా స్పందించకుంటే కఠినమైన నిర్ణయం తీసుకునే యోచనలో కవిత ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అవసరమైతే బీఆర్ఎస్ నుంచి బయటకు వెళ్లేందుకు కూడా ఆమె సిద్ధమైనట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కవిత కొత్త పార్టీ దిశగా అడుగులు వేసే అవకాశం లేకపోలేదని అంటున్నాయి. రెండు వారాల కిందటే కవిత కీలక నిర్ణయం తీసుకుంటుందని భావించారు. ఎందుకో కార్యరూపం దాల్చలేదు. తాను రాసిన లేఖపై కేసీఆర్ స్పందిస్తారని, తాను ప్రస్తావించిన అంశాలపై చర్చిస్తారని ఆమె భావించారని, కానీ అవేమీ జరగలేదని, మరికొంత సమయం కవిత ఎదురు చూశారని, ఈ లోగా ఆమె రాసిన లేఖ బయట పడిందని తెలిపాయి

**పార్టీ పేర్లు ఇవే**

తప్పనిసరి పరిస్థితుల్లో బీఆర్ఎస్ నుంచి బయటకు వెళ్లాల్సివస్తే కొత్త పార్టీ పెట్టడం ఖాయమని కవిత సన్నిహితవర్గాలు వెల్లడించాయి. ఒకటి రెండు పేర్లు చర్చకు వచ్చినట్లు సమాచారం. తన మానస పుత్రిక తెలంగాణ జాగృతి సంస్థ పేరునే పార్టీ పేరుగా ఖరారు చేసే అవకాశాలు లేకపోలేదని సన్నిహితులు చెబుతున్నారు. తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి(టీబీఆర్ఎస్) పేరును కూడా ఆమెతో సన్నిహితంగా ఉండే కొందరు బీసీ నేతలు తెరపైకి తీసుకువచ్చినట్లు తెలుస్తోంది.

**లీకేజీపై కవిత గరంగరం**

ముఖ్యంగా తన లేఖ లీకేజీపై కవిత తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. తాను చెబుతున్న దయ్యాలే వాటిని కావాలని బయటకు విడుదల చేసి ఉండాలని ఆమె భావిస్తున్నారు. ముందు లేఖ ఎలా లీకైందన్న విషయం బయటకు రావాల్సిందేనని కవిత పట్టుబడుతున్నట్లు తెలిసింది. గతంలోనూ అనేక చేదు అనుభవాలను కవిత ఎదుర్కొన్నారని సన్నిహిత వర్గాలు అంటున్నాయి. గతంలో కేసీఆర్‌తో ఫోన్‌లో మాట్లాడేందుకు కవిత పలుమార్లు ప్రయత్నించినా తన తండ్రికి ఫోన్ కూడా ఇవ్వకుండా చేశారని, ఇటువంటి పరిస్థితులు ఆమెకు మింగుడు పడకుండా చేశాయని సమాచారం. తన లేఖ లీకేజీ వీరులెవరో తెలిసేదాకా పార్టీ కార్యాలయానికి కానీ, కేసీఆర్ వద్దకు కానీ వెళ్లకూడదని మరో ఆలోచన కూడా కవితకు ఉన్నట్లు సన్నిహితులు చెబుతున్నారు. తాను రాసిన లేఖనే లీకు చేస్తారా అన్న ఆగ్రహావేశాలతో ఆమె ఉన్నట్లు జాగృతి వర్గాలు వెల్లడించాయి. ప్రధానంగా లీకు వీరులపై పార్టీ అధిష్ఠానం చర్యలు తీసుకోవాల్సిందేనని ఆమె డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. శనివారం ఎర్రవల్లిలో కేసీఆర్ ఫాంహౌజ్‌లో ఉన్న ఇద్దరు ముగ్గురితో కవిత ఫోన్‌లో మాట్లాడినట్లు సమాచారం. లేఖలో కవిత పేర్కొన్న అంశాల్లో తప్పేముందన్న నేతలు లేకపోలేదు. కవిత లేఖ విషయంలో ఎవ్వరూ నోరెత్తవద్దన్న అధిష్ఠానం ఆదేశాల మేరకు అంతా గప్‌చుపగా ఉన్నారు. ఆమె ప్రస్తావించిన అంశాలు ఎంతో విలువైనవని మాత్రం అంటున్నారు. కేసీఆర్ కోటరీ విషయంలో కవిత ప్రస్తావించిన అంశాలపై బహిరంగంగా మీడియాతో మాట్లాడే ధైర్యం ఏ ఒక్కరూ చేయలేక పోతున్నారు. శనివారం నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ మాజీ ఎంపీపీ కవిత లేఖలో ప్రస్తావించిన అంశాలు సరైనవేననీ, దానిపై అధిష్ఠానం సీరియెసగా చర్చించాల్సిందేనని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌లో కవిత అంశంపై ఒక్క కేటీఆర్ తప్ప మిగిలిన వాళ్లు అంతా మౌనముద్ర దాల్చారు. కేటీఆర్ కూడా కేసీఆర్ ఆదేశాల మేరకే కవిత అంశంపై స్పందించారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. పార్టీ అంతర్గత విషయాలను అంతర్గతంగానే మాట్లాడాలని చెప్పడం ద్వారా కవిత వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. ఒక రకంగా కవిత బహిరంగంగా అలా మాట్లాడటం సరికాదన్న ధోరణితో పార్టీ అధిష్ఠానం ఉన్నట్లు కేటీఆర్ వ్యాఖ్యల ద్వారా తేటతెల్లమైందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

**శనివారమంతా ఇంటికే పరిమితం**

శుక్రవారం రాత్రి విదేశాల నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న కవిత శనివారమంతా ఇంటికే పరిమితమయ్యారు. బయటకు రాలేదు. ప్రయాణ బడలిక కారణంగా కొంత సేపు కవిత విశ్రాంతి తీసుకున్నారని సన్నిహితులు వెల్లడించారు. ఎవర్నీ కలిసేందుకు కవిత ఇష్టపడలేదని తెలిపారు. ఆమె ఎవరికి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని జాగృతి వర్గాలు వెల్లడించాయి. తన భర్త అనిల్ తరపున బంధువులే పెద్ద సంఖ్యలో వచ్చినట్లు తెలుస్తోంది. వారితో కొంతసేపు మంతనాలు జరిపినట్లు సమాచారం.

PUBLISHED,OWNED BY BANDARI MARUTHI ON BEHALF OF SRK MEDIA 8-1-401/1, KATTARAMPUR, KARIMNAGAR, TELANGANA,9618181112: EDITOR-IN CHIEF: MANASANI KRISHNA REDDY

## పహల్గాం దాడి పట్ల మరో బీజేపీ నాయకుడి సంచలన వ్యాఖ్యలు



పహల్గాం దాడిలో మహిళలకు ధైర్యం లేకనే భర్తలను కోల్పోయారని, శిక్షణ లేకనే పర్యాటకులు చేతులు ముడుచుకొని చనిపోయారని వ్యాఖ్యానించిన బీజేపీ ఎంపీ రామ్ చందర్ జంగ్రా కల్నల్ సోఫియా ఖురేషి పట్ల బీజేపీ మంత్రి చేసిన వ్యాఖ్యలు మరవకముందే, పహల్గాం దాడి గురించి మరో బీజేపీ ఎంపీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. పహల్గాం దాడిలో చనిపోయిన వారు మోడీ మొదలుపెట్టిన అగ్నివీర్ పథకంలో శిక్షణ తీసుకొని ఉంటే చనిపోయేవారు కాదని, అక్కడున్న మహిళకు కొంచెం ధైర్యం ఉన్నా వారి భర్తలను కాపాడుకునేవారని వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాజ్య సభ ఎంపీ రామ్ చందర్ జంగ్రా సరైన ఆయుధాలు, శిక్షణ లేకనే పర్యాటకులు చేతులు ముడుచుకొని ఉగ్రవాదుల బుల్లెట్లకు తలొంచి మృత్యువాత పడ్డారని సంచలన ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ.

## కరోనా కేసులు పెరుగుతున్నాయ్.. జర జాగ్రత్త..!



కరోనా రీ ఎంట్రీ మళ్లీ కలకలం రేపుతోంది. కొత్త రూపంలో పంజా విసురుతోంది. దేశ వ్యాప్తంగా పెరుగుతున్న కరోనా కేసులే అందుకు నిదర్శనం. పలు రాష్ట్రాల్లో ముఖ్యంగా పట్టణాల్లోనే కరోనా కేసులు నమోదు అవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.రెండు కొత్త వేరియంట్లలో కరోనా ప్రభావం చూపిస్తున్నట్లు ఇండియన్ జీనోమిక్స్ కన్సార్టియం నిపుణులు గుర్తించారు.7 అనే కరోనా వేరియంట్స్ ను గుర్తించినట్లు అధికారులు తెలిపారు.ఇప్పటికే.. జేఎన్.1 వేరియంట్ కేసులు నమోదయ్యాయి.. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీలో కేసులు పెరుగుతున్న దృష్ట్యా.. అప్రమత్తంగా ఉండాలని.. అన్ని సౌకర్యాలతో ఆస్పత్రులను సిద్ధం చేసుకోవాలంటూ అధికారులు సూచనలు జారీ చేశారు.దేశంలోనే అత్యధికంగా కేరళలో కరోనా ఇన్ఫెక్షన్లు వెలుగులోకి వస్తున్నాయి. కేరళలో 200మందికి పైగా కరోనా లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. దాంతో.. ఆస్పత్రుల్లో మాస్కులు తప్పనిసరి చేసింది కేరళ ప్రభుత్వం.. మహారాష్ట్రలోనూ కరోనా కేసుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఒక్క ముంబైలోనే ఈ నెలలో 95 కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. కర్నాటకలో 35 కరోనా కేసులు నమోదు అయ్యాయి.ఢిల్లీలో 24 గంటల్లో 23 కరోనా కేసులు నమోదు అయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో కరోనా కేసులు నమోదు అవుతుండగా.. నోయిడాలో తొలి కరోనా కేసు రికార్డ్ అయింది. గాజియాబాద్‌లో ఇప్పటికే 4 కేసులు నమోదు అయ్యాయి. తమిళనాడులో సైతం కేసులు పెరుగుతున్నాయి.. దీంతో ఆయా ప్రభుత్వాలు ఇప్పటికే అధికారులకు పలు సూచనలు జారీ చేశారు భారతదేశంలో రెండు కొత్త 19 వేరియంట్లు కనుగొనబడ్డాయని.. ఇప్పటివరకు దేశంలో 257 యాక్టివ్ కేసులు నమోదైనట్లు అధికార వర్గాలు తెలిపాయి.. కనీసం 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో కేసులు వెలుగు చూశాయి. ఇదిలాఉంటే.. కోవిడ్ సంబంధిత లక్షణాలతో ఇప్పటివరకు ఐదుగురు మరణించినట్లు పేర్కొంటున్నారు. దీనిపై అధికార సమాచారం రావాల్సి ఉంది.తెలుగు రాష్ట్రాల్లోనూ మళ్లీ కరోనా కలవరం మొదలైంది. తెలంగాణలో తొలి కరోనా కేసు నమోదైంది. విశాఖలో 2 కరోనా కేసులు, కడపలో రెండు కేసులు నమోదవడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. అలెర్ట్ అయిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు.. విశాఖ జీజీహెచ్‌లో కరోనా ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశారు.

రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్..

ఇక.. దేశంలో కరోనా కేసులు పెరుగుతుండడంతో అన్ని రాష్ట్రాలను కేంద్రం అలెర్ట్ చేసింది. ముందు జాగ్రత్తగా ఆస్పత్రులు సిద్ధం చేయాలని ఆదేశించింది. అయితే.. ఆయా రాష్ట్రాల్లోని కరోనా బాధితులకు కేవలం స్వల్ప లక్షణాలు మాత్రమే ఉన్నాయని కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. బాధితుల్లో ఎక్కువ మంది ఇంట్లోనే చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపింది. భయపడాల్సిన అవసరం లేదని సూచించింది.

# బీజేపీలోకి కవిత, డీకే అరుణ రియాక్షన్ ఇదే

కేసీఆర్ కు కవిత రాసిన లేఖపై తెలంగాణ రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. కవిత ఉద్దేశపూర్వకంగానే ఈ లేఖ రాసి, లీక్ చేయించారని ఓ వైపు, కేటీఆర్ %-% హరీష్ రావులు కలిసి ఈ లేఖను బయటకు రిలీజ్ చేయించారని మరోవైపు ప్రచారం జరుగుతోంది.బీఆర్ఎస్ లో ప్రాధాన్యత లేకపోవడంతో కొత్త పార్టీ ఏర్పాటుకు కవిత రెడీ అయ్యే, కేసీఆర్ చుట్టూ కొంతమంది కోవర్టులు ఉన్నట్లు ఆరోపించారనే చర్చ జరుగుతోంది. అయితే, బీఆర్ఎస్ ను వీడి కొత్తగా పార్టీ ఏర్పాటు చేస్తే ఆమె మరో షర్మిల అవుతుందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే కవిత బీజేపీలో చేరుతారు అనే ప్రచారం కూడా విస్తృతంగా జరుగుతోంది. దీనిపై బీజేపీ ఎంపీ డీకే అరుణ సంచలన వ్యాఖ్యలు చేశారు. కవితను ఎట్టి పరిస్థితుల్లో బీజేపీలో చేర్చుకోమని స్పష్టం చేశారు. ఎవరిని బడితే వారిని పార్టీలో చేర్చుకోమని, పార్టీలో చేరుతామని వచ్చే వాళ్ల ప్రొఫైల్ చూసి చేర్చుకుంటామని చెప్పారు. అన్ వాంటెడ్ గెస్టులను పార్టీలోకి ఆహ్వానించబోమని తెలిపారు.ఇక, కేసీఆర్ కు కవిత రాసిన లేఖ ఎలా బయటకు వచ్చింది అనేది కేసీఆర్, కేటీఆర్ , కవితకు మాత్రమే తెలియాలని చెప్పారు డీకే అరుణ. కుటుంబ సభ్యులు లేదా కవిత సన్నిహితులే ఈ పని చేసి ఉంటారని , దీని వెనక ఎవరున్నారు అనేది కవిత సమాధానం చెప్పాలన్నారు అరుణ..



# తల్లిదండ్రులు వారి పిల్లలను శక్తి మేర చదివించాలి: పొన్నం



హైదరాబాద్, మే 25: విద్యను రాబోయే తరానికి అందించే క్రమంలో పిల్లలను వారి శక్తి మేరకు చదివించాలని తల్లిదండ్రులకు తెలంగాణ రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు నిచ్చారు. అప్పుడు సమాజంలో అందరూ విద్యకు దగ్గరవుతారన్నారు. మహిళలను స్వేచ్ఛగా ముందుకు తీసుకు వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో సామాజికవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే సినిమాను బీసీ ప్రజా ప్రతినిధులతోపాటు బీసీ సంఘాలతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ వీక్షించారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. భారతదేశంలో మొట్టమొదటిసారిగా వెనుకబడిన బలహీన వర్గాలకు సంబంధించి కాకాసాహెబు కాలేల్కర్ ఒక ప్రతిపాదనను సిద్ధం చేశారన్నారు. ఆయన ప్రతిపాదన మేరకు బీసీ మండల కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. దేశంలో బీసీల వికాసం కోసం వీరు పని చేశారని చెప్పారు. వీరికి స్ఫూర్తి జ్యోతిరావు పూలే అని మంత్రి పొన్నం స్పష్టం చేశారు.వీరందరి కృషిని కొనసాగిస్తూ తెలంగాణ ప్రభుత్వ సారథ్యంలో దేశంలోనే తొలి సారిగా కుల గణన చేపట్టడం జరిగిందని ఆయన వివరించారు. అందుకు మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్లు వచ్చినప్పుడు ఎస్సీ,ఎస్టీలకు సైతం ఇవ్వాలన్నప్పుడు ఆ బిల్లు పెండింగ్‌లో పడిందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డిని సినిమా ప్రముఖులతో కలిసి ట్యాక్స్ మినహాయింపు జరిగేలా చేస్తామన్నారు.తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్‌గా కుల గణన చేసుకున్నామని.. తద్వారా బీసీలకు చట్టంలో రిజర్వేషన్లు పెంచుకున్నామన్నారు.

# ఫేక్ ట్రేడింగ్ యాప్‌తో రిటైర్డ్ ఉన్నతాధికారికి రూ.6.8 కోట్ల టోకరా..

**నకిలీ స్టాక్ ట్రేడింగ్ యాప్‌తో రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారికి మోసం**
**బాధితుడు కృష్ణన్ కుమార్ కౌశల్ రూ.6.8 కోట్లు నష్టపోయిన వైనం**
**కేరళకు చెందిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన చెన్నై పోలీసులు**
**మోసగించిన డబ్బు హవాలా, క్రిప్టో ద్వారా విదేశాలకు తరలింపు**
**ఇదే కేసులో గతంలో ఢిల్లీ ప్రాంతంలో ఐదుగురి అరెస్టు**




ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో జరుగుతున్న మోసాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఇటీవల, నకిలీ స్టాక్ ట్రేడింగ్ యాప్‌ను నమ్మిన తమిళనాడుకు చెందిన ఒక రిటైర్డ్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) అధికారి ఏకంగా రూ. 6.8 కోట్లు పోగొట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి గ్రేటర్ చెన్నై పోలీసులు కేరళకు చెందిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు.

వివరాల్లోకి వెళితే.. హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన కృష్ణన్ కుమార్ కౌశల్ (60), 1990 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి. ఆయన తమిళనాడు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్‌గా జూలై 2024లో పదవీ విరమణ చేశారు. రెండు నెలల క్రితం ఆయన పోలీసులకు ఫిర్యాదు చేస్తూ, తన జీవితాంతం సంపాదించిన డబ్బు, పదవీ విరమణ ప్రయోజనాలు, ఇంటి అమ్మకం ద్వారా వచ్చిన సొమ్మును నకిలీ పెట్టుబడి యాప్‌ల ద్వారా మోసపోయానని తెలిపారు.

పోలీసుల కథనం ప్రకారం.. కృష్ణన్ కుమార్‌కు డిసెంబర్ 2024లో వాట్సాప్ ద్వారా కొన్ని సందేశాలు అందాయి. వాటి ద్వారా 'ఎస్ఎంసీ అపెక్స్', 'శాండా క్యాపిటల్' అనే రెండు నకిలీ పెట్టుబడి యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్‌లుగా పరిచయం చేసుకున్న మోసగాళ్లు, అధిక లాభాలు వస్తాయని నమ్మబలికారు. దీంతో, జనవరి 2025 మొదటి వారం నుంచి నెలాఖరులోగా సుమారు రూ. 6.58 కోట్లను వివిధ బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు.

అయితే, యాప్‌లో షేర్ల విలువ రోజూ పెరుగుతున్నట్లు చూపించినా, అధికారిక స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ, బీఎస్ఈ) గణాంకాలతో పోల్చి చూసినప్పుడు తేడాలు కనిపించడంతో కృష్ణన్ కుమార్ అనుమానం వ్యక్తం చేశారు. "యాప్‌లో చూపిన షేర్ల విలువ రోజూ పెరిగేది, కానీ అధికారిక స్టాక్ ఎక్స్ఛేంజ్ డేటాతో సరిచూస్తే ఆ విలువలు సరిపోలలేదు" అని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మోసపోయానని గ్రహించిన ఆయన, జాతీయ సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ (1930)కు ఫిర్యాదు చేసి, చెన్నై పోలీసుల సైబర్‌క్రైమ్ వింగ్‌ను ఆశ్రయించారు. ఇన్‌స్పెక్టర్ పీర్ బాషా నేతృత్వంలోని ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టి, మోసపూరిత బ్యాంకు ఖాతాల ఆధారంగా కేరళలో నిందితులను గుర్తించింది. ఎర్నాకులంకు చెందిన శ్రీజిత్ ఆర్.నాయర్ (47), కోజికోడ్‌కు చెందిన అబ్దుల్సాలు (47), మలప్పురంకు చెందిన మహమ్మద్ ఫర్వాయిజ్ (44)లను అరెస్టు చేసి, ట్రాన్సిట్ వారెంట్‌పై చెన్నైకి తరలించి జ్యుడీషియల్ కస్టడీకి పంపారు.

ఈ ముగ్గురూ సైబర్ నేరగాళ్ల తరఫున బ్యాంకు ఖాతాలను నిర్వహిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. మోసగించిన డబ్బును హవాలా మార్గాల ద్వారా విదేశాలకు తరలించి, ఆపై బినాన్స్ ట్రేడింగ్ యాప్ ద్వారా యూఎస్‌డీటీ క్రిప్టోకరెన్సీగా మార్చినట్లు పోలీసులు కనుగొన్నారు. ఈ కేసుకు సంబంధించి గతంలో ఢిల్లీ, పరిసర ప్రాంతాలకు చెందిన మరో ఐదుగురిని అరెస్టు చేసినప్పటికీ, కేరళకు చెందిన ఈ ముగ్గురూ డబ్బును క్రిప్టో లావాదేవీల ద్వారా మళ్లించడంలో కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు తెలిపారు. "ఈ నిందితులు తమిళనాడులోని ఇతర ప్రాంతాలతో పాటు, వివిధ రాష్ట్రాల్లోనూ ఇలాంటి మోసాలకు పాల్పడి ఉండవచ్చని అనుమానిస్తున్నాం" అని ఒక సీనియర్ పోలీస్ అధికారి వెల్లడించారు.

# రాహుల్‌తో జ్యోతి మల్హోత్రా ఫోటో వెనుక నిజం ఏమిటంటే..



పలు ఫ్యాక్ట్ చెకింగ్ ఏజెన్సీలు రాహుల్, జ్యోతి మల్హోత్రా ఫోటోలు మార్ఫింగ్ చేసిన ఫోటోలుగా డిక్లేర్ చేసాయి. గూగుల్ ఇమేజ్ సెర్చ్ వివరాల ప్రకారం, 2018లో పలు మీడియా సంస్థలు ఒరిజనల్ ఫోటోను ప్రచురించాయి. అప్పటికి మల్హోత్రా తన యూబ్యూట్ కెరీర్‌ను ప్రారంభించనే లేదు.

న్యూఢిల్లీ: పాకిస్తాన్‌తో గూఢచర్యానికి పాల్పడిన ఆరోపణలపై గత నెలలో అరెస్టయిన యూబ్యూటర్ జ్యోతి మల్హాత్రా తో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కలిసి ఉన్నట్టు ఓ ఫోటో సామాజిక మాధ్యమాల్లో హల్ చల్ చేస్తోంది. పలువురు నెటిజన్లు ఈ ఫోటోను షేర్ చేయడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "గూఢచర్యం చేస్తూ పట్టుబడిన హర్యానాకు చెందిన చెందిన యూబ్యూటర్‌తో రాహుల్ ఉన్నారు. ప్రతి ద్రోహి, జాతివ్యతిరేక శక్తి రాహుల్‌తో కనిపిస్తుండం చాలా స్ట్రేంజ్. దేశానికి ఎదురవుతున్న కల్లోలాల వెనుక రాహుల్ ఉన్నారా?" అని ఓ నెజియన్ సూటి ప్రశ్న వేశారు. ఈ నేపథ్యంలో ఈ ఫోటో వెనుక నిజం ఎంత? ఎప్పటిదీ ఫోటో? ఇందులో మార్ఫింగ్ వ్యవహారం ఏదైనా ఉందా అనేది ఆసక్తికరంగా మారింది.

పలు ఫ్యాక్ట్ చెకింగ్ ఏజెన్సీలు రాహుల్, జ్యోతి మల్హోత్రా ఫోటోలు మార్ఫింగ్ చేసిన ఫోటోలుగా డిక్లేర్ చేసాయి. గూగుల్ ఇమేజ్ సెర్చ్ వివరాల ప్రకారం, 2018లో పలు మీడియా సంస్థలు ఒరిజనల్ ఫోటోను ప్రచురించాయి. అప్పటికి మల్హోత్రా తన యూబ్యూట్ కెరీర్‌ను ప్రారంభించనే లేదు. మార్ఫ్‌డ్ ఫోటో రివర్స్ ఇమేజ్ సెర్చ్ చేసినప్పుడు రాహుల్‌తో ఉన్న వ్యక్తి కాంగ్రెస్ మాజీ నాయకురాలు అదితి సింగ్ అని తేలింది. జ్యోతిమల్హోత్రా ఏదైతే చీర కట్టుకుని వైరల్ ఫోటోల్లో ప్రస్తుతం కనిపిస్తోందో అదే చీరలో అదితి సింగ్ కనిపిస్తున్నారు. అదే ఫోజులో కూడా కనిపిస్తున్నారు. బ్యాక్‌గ్రౌండ్‌లో కనిపిస్తున్న వ్యక్తి కూడా మారలేదు. అదితి సింగ్‌తో రాహుల్ ఫోటో ఏళ్ల క్రితం నాటిది. ఆమె 2017లో ఈ ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. అదితిసింగ్ రాయబరేలికి చెందిన కాంగ్రెస్ మాజీ నాయకురాలు. 2021లో బీజేపీలో చేరారు. ప్రస్తుతం ఆమె రాయబరేలి సదర్ నియోజకవర్గానికి బీజేపీ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

**జ్యోతి మల్హోత్రా ఎవరు?**

పాకిస్తాన్‌తో గూఢచర్యం నడుపుతున్నారనే ఆరోపణలపై జ్యోతి మల్హోత్రా గత నెలలో అరెస్టయ్యారు. పాకిస్తాన్ హైకమిషన్ స్టాఫర్ డేనిష్‌తో 2023 నవంబర్ నుంచి ఆమ్ సంప్రదింపులు సాగిస్తున్నారు. దేశానికి సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని అందజేస్తున్నారనే ఆరోపణలను ఆమె ఎదుర్కొంటోంది. గుఢచర్యానికి పాల్పడుతున్న ఆరోపణలపై డేనిష్‌ను మే 13న ఇండియా నుంచి బహిష్కరించారు. జ్యోతి మల్హోత్రా గుఢచర్యం వ్యవహారంపై ఎన్ఐఏ, ఇంటెలిజెన్స్ బ్యూరో, మిలటరీ ఇంటెలిజెన్స్ అధికారులు లోతుగా ఆమెను విచారిస్తున్నారు. జ్యోతి మల్హోత్రా పాకిస్తాన్‌లో ఆస్తులను పెంచుకున్నట్టు పోలీసులు చెబుతున్నారు. యూట్యూబ్‌లో ఆమెకు 3.9 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు కూడా ఉన్నారు. పాకిస్తాన్, చైనా, బంగ్లాదేశ్ సహా పలు దేశాల్లో తాను పర్యటించినట్టు విచారణలో ఆమె అంగీకరించినట్టు తెలుస్తోంది. గూఢచర్యం ఆరోపణలపై గత రెండు వారాల్లో పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ నుంచి 12 మందిని అరెస్టు చేయగా అందులో జ్యోతి మల్హోత్రా ఒకరు.